# ప్రజలే మా బలగం

మీ ఆశీర్వాదంతో గెలుస్తాం

- ఢిల్లీ పార్టీలకు ఓటేస్తే గోస పడుతం
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- జూలపల్లి మండలం వడ్కాపూర్‌కు చెందిన 500 మంది బీఆర్ఎస్‌లోకి
- పెద్దకల్వల, నిట్టూరులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం


పెద్దపల్లి : వడ్కాపూర్‌లో మహిళలతో కలిసి నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే దాసరి, రవీందర్‌సింగ్

పెద్దపల్లి/ పెద్దపల్లి రూరల్, నవంబర్ 1: ప్రజలే బీఆర్ఎస్ బలం..బలగం అని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. 14 ఏండ్లు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ.. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో వడివడిగా అభివృద్ధివైపు అడుగులేస్తున్నదని చెప్పారు. ఈ తరుణంలో ఢిల్లీ పార్టీలో చేతిలో ఆగంకాక తప్పదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. చేసిన పనులను చూసి మళ్లీ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తిచేశారు. బుధవారం పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో బీఆర్ఎస్ సీనియర్ నేత పూల్లూరి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో జూలపల్లి మండలం వడ్కాపూర్‌కు చెందిన సుమారు 500 మంది, అలాగే తొలిసారిగా ఓటు హక్కు పొందిన 50 మంది గులాబీ పార్టీలో చేరారు. వీరికి దాసరి మనోహర్‌రెడ్డి రాష్ట్ర సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్‌తో కలిసి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే పెద్దపల్లి మండలం పెద్దకల్వల, నిట్టూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. యువకులు పూలవర్షం కురిపించారు. అనంతరం ఆయాచోట్ల మాట్లాడారు. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో తెలంగాణను అన్నింటా దేశానికే దిక్సూచిగా నిలిపారని కొనియాడారు. నిరంతర కరెంట్, రైతుబంధు, రైతుబీమా పథకాలతో రైతుపక్షపాతిగా నిలిచారన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, బీసీబంధు, మైనార్టీ బంధులాంటి స్కీంలతో పేదల బతుకుల్లో వెలుగులు నింపారన్నారు. అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీలేదని దుయ్యబట్టారు. ఇప్పుడు అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇస్తున్నదని మండిపడ్డారు. ప్రజలు ఆలోచించాలని అభివృద్ధి చేసేవారిని ఆదరించాలని కోరారు. బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తే తెల్లరేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తామని, రూ. 400 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చారు. రవీందర్‌సింగ్ మాట్లాడుతూ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

### వడ్కాపూర్ గులాబీ మయం...

జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామం గులాబీ మయమైంది. గ్రామానికి మహిళలు, పురుషులు, యువతి, యువకులు దాదాపు 500 మంది ఎమ్మెల్యే దాసరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. దీంతో 70 శాతం మంది బీఆర్ఎస్ వైపు ఉన్నట్లు సర్పంచ్ మహంకాళి తిరుపతి తెలిపారు. అలాగే యువ ఓటర్లు సైతం గులాబీ పార్టీకి జైకొట్టారు. కార్యక్రమంలో జూలపల్లి ఎంపీపీ కూసుకుంట రమాదేవీ రాంగోపాల్‌రెడ్డి, సర్పంచ్ మహంకాళి తిరుపతి, వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, నేతలు పూల్లూరి రాజేశ్వర్‌రావు, సీ సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి, నాయకులు కృ పాకర్‌రావు, ఎర్రోళ్ల రాములు, కొండయ్య, తమ్మడబోయిన మల్లేశం, కత్తెర్ల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, అనగోని శ్రీనివాస్‌గౌడ్, అడప లక్ష్మణ్ పాల్గొన్నారు.

### మోసపూరిత కాంగ్రెస్‌ను నమ్మద్దు..

ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి పెద్దకల్వల, నిట్టూరులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆయా సందర్భాల్లో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి కండ్లముందరే ఉన్నదన్నారు. ఏ ఊరికి వెళ్లి తారురోడ్లు, శుభ్రమైన మురుగు కాలువలు కనిపిస్తున్నాయని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ హయాంలో, బీఆర్ఎ స్ పాలనలో జరిగిన అభివృద్ధిని భేరిజు వేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. మోసపూరిత హామీలతో ముందుకువస్తున్న కాంగ్రెస్‌ను నమ్మవద్దని కోరా రు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీలు బండారి స్రవంతీ శ్రీనివాస్ గౌడ్, పొన్నమనేని బాలాజీరా వు, పార్టీ మండలాధ్యక్షుడు మర్కులక్ష్మణ్, ఎంపీటీసీ జక్కుల రుక్కమ్మా లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ మేకల లక్ష్మన్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్ యాదవ్, నేతలు నర్ల పోల్‌రాజ్ యాదవ్, నర్ల అంజయ్యా యాదవ్, సలేంద్ర కొమురయ్య యదవ్, సలేంద్ర రాములు యాదవ్, పయ్యావుల కొమురయ్యయాదవ్, కల్వల రవి, నర్ల బాపు, బత్తుల లింగయ్య, సలేంద్ర శ్రీనివాస్, రమేశ్, శ్రీనివాస్, సంతోష్, గోపాల్, శంకరయ్య, సది. నర్ల సాయి యాదవ్, పర్స సురేష్ యాదవ్, శ్రీకాంత్, తీగల ధర్మపురి, అర్కుటి రామస్వామి యాదవ్, చిన్నకల్వల విండో చైర్మన్ మోహన్‌రావు, సర్పంచ్ ఆరెపల్లి కవితావెంకట్రాజం, గాండ్ల సతీశ్, ఆకుల సువర్ణ శ్రీనివాస్, మాదారపు వేణుగోపాల్‌రావు ఉన్నారు.


పెద్దపల్లి రూరల్: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దాసరి

### పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పెద్దపల్లి టౌన్ నవంబర్ 1: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లిలో జిల్లా భవన నిర్మాణ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించిందని గుర్తుచేశారు. వీరికి పక్కా భవానాల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా భవన నిర్మాణ సంఘం నాయకులను శాలువాలతో సత్కరించారు. భవన నిర్మాణ సంఘాల నాయకులు పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజుకుమార్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, గాదె మాధవి, భవన నిర్మాణ సంఘాల నాయకులు వడ్లకొండ లింగమూర్తి,రాఘవపూర్ సదయ్య, శ్రీకాంత్, గజ్జెల కనుకయ్య, చంద్రగిరి ఉదయ్‌కుమార్, రాజేశం, తగరం నరేశ్, కల్లెపల్లి రవి, శ్రీనివాస్, వల్లెపు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

# ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి

- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

కోల్‌సిటీ, నవంబర్ 1: ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హామీ ఇచ్చారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు గుర్తింపు దక్కిందని చెప్పారు. బుధవారం గోదావరిఖనిలో ఆర్యవైశ్య భవన్‌లో సంఘం నూతన కార్యవర్గం, మహిళా కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చందర్ ముఖ్యతిథిగా హాజరై కార్యవర్గంచే ప్రమాణం చేయించారు. సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడతూ తెలంగాణలో సీఎం కేసీఆర్ కుల వృత్తులకు పెద్దపీట వేశారన్నారు. భవనాలకు నిధులు ఇచ్చారని, వృత్తులపై ఆధారపడ్డ వారికి పనిముట్లు, వాహనాలు అందించారని గుర్తుచేశారు. నియోజకవర్గంలోని ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే చందర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పోలీస్ హౌ సింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, నగర పాలక మేయర్ బంగి అనిల్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు క్యాస శ్రీనివాస్ పాల్గొన్నారు.

### చందర్ గెలుపు ఖాయం..

రామగుండం నియోజ కవర్గంలో ఎమ్మెల్యేగా చందర్ గెలుపు ఖాయమని రామగుండం ఆల్ మెకానిక్ సొసైటీ సభ్యులు స్పష్టం చేశారు. బుధవారం సొసైటీ సమావేశమై తీర్మానం చేసినట్లు ప్రకటించింది. నియోజకవరాగ్న్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం తథ్యమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు జాహిద్ పాషా తదితరులు ఉన్నారు.

# గడపగడపకూ వెళ్లండి

- మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 1: 'కార్యకర్తలు గడపగడపకూ వెళ్లండి..సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించండి.' అంటూ మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. నెలరోజుల పాటు సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయండి అని కోరారు. మంథని రాజగృహలో ఇటీవల కాంగ్రెస్ లో చేరిన మంథని మండలం లక్కేపూర్‌కు చెందిన దువ్వాసి రవీందర్, గుంజపడుకు చెందిన యువకులు, మల్హార్ మండలం ఎడ్లపల్లికి చెందిన పట్టి రాజక్క, సమ్మయ్య, అక్కినేని లక్ష్మయ్య, నాగయ్య, విజ్జగిరి శ్రీనివాస్, లక్ష్మణ్ మరో 100 మంది పెద్ద సంఖ్యలో మహిళలు, మహాముత్తారం మండలం ములుగుపల్లికి చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మధూకర్, మంథని ఎన్నికల ఇన్‌చార్జి, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు అమలు చేస్తున్న పథకాలను చూసే అన్ని పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కొత్తగా పార్టీలో చేరిన వారిని సమన్వ యం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈద శంకర్‌రెడ్డి మాట్లాడు తూ మారుమూల ప్రాంతమైన మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘ నత మధూకర్‌కే దక్కుతుందన్నారు. నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడిని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపాలని కోరారు.

### చేరికల జోరు..

మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, మల్హార్, కాటారం, మహదేవపూర్, పల్మెల, మహాముత్తారం మండలాల్లో ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు, యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారు. తాజాగా మల్హార్, మహాముత్తారం మండలాలకు చెందిన వారు భారీగా బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల కష్ట, సుఖాల్లో పాలు పంచుకుంటున్న మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

### వీడినవారు పునరాలోచించాలి

బీఆర్ఎస్‌ను వీడిన వారు పునరాలోచించాలని, ఈ నెల 30లోగా తిరిగి పార్టీలో చేరాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సూచించారు. మంథని రాజగృహలో ఆయన మాట్లాడుతూ.. లక్కేపూర్ గ్రామానికి చెందిన దువ్వాసి రవీందర్ ఎన్నో ఏండ్లు బీఆర్ఎస్‌డలో పని చేస్తూ కొంతమంది కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మి పార్టీని వీడారన్నారు. ఆయన తన తప్పును త్వరిత గతిన తెలుసుకొని తిరిగిరావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి షరతులు లేకుం డా పార్టీ కోసం శ్రమించిన రవీందర్ తిరిగి రావడం గొప్ప విషయమన్నారు.


మహిళ కు గులాబీ కండువా కప్పతున్న పుట్ట మధూకర్

# నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలి


మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, నవంబర్1: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేయాలని పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెకర్లు అరుణశ్రీ , జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి రిటర్నింగ్, అసిస్టెం ట్ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ల ప్రక్రియ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలవుతుందన్నారు. 3 నుంచి రిటర్నింగ్ అధికారుల ఆఫీసులో ఉదయం 11 గంటల నుంచి మ ధ్యాహ్నం 3 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. నామినేషన్ ఫారాలు ఆన్‌లైన్, రిటర్నింగ్ ఆఫీసు కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థి ఫొటో, అఫిడవిట్‌తో సహా నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంద న్నారు. అభ్యర్థికి నిబంధనలు, ఖర్చు వివరాలు, ఎన్నికల వ్యయ రిజిష్టర్లు, ఓటరు జాబితా సంబంధించిన పూర్తి సమాచారం అందించాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు చేయడానికి వీలు లేదన్నారు. ప్రతిరోజు వచ్చే నామినేషన్ల వివరాలు నో టీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని సూచించారు. స్వ తంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థి తన పేరు ను బ్యాలెట్ పేపర్‌పై తెలుగులో తప్పనిసరిగా ఎలా రాయాలో తెలియజేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణపై రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో డ్రై రన్ నిర్వహించాలని, మ్యాన్యువల్స్ సంపూర్ణంగా చదవాలన్నారు. కలెక్టరేట్ సీ సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, డీటీ ప్రవీణ్ పాల్గొన్నారు.